క్లుప్తంగా

యువత క్రీడల్లో రాణించాలి

స్త్రీశిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ విశాల



బ్యాటింగ్ చేసి క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న విశాల

కేశంపేట: యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని స్త్రీశిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ టీ విశాల సూచించారు. మండలంలోని పాపిరెడ్డిగూడలో శుక్రవారం అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడుతూ.. అంబేడ్కర్ సూచించి మార్గంలో యువత నడవాలన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని అందరు ఐక్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పీ లక్ష్మీనారాయణ, కే నర్సింలు, ఎల్ పక్కీరయ్యగౌడ్, ఏ శ్రీను, కృష్ణయ్య, రామస్వామి, ప్రేమ్, కుమార్, రవి, కార్తీక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



బాధిత కుటుంబానికి నగదు అందజేస్తున్న సంఘం సభ్యులు


కేశంపేట: మండల పరిధిలోని పాపిరెడ్డిగూడలో ఇటీవల చనిపోయిన సత్తయ్య కుటుంబానికి గ్రామ ముదిరాజ్ సంఘం తరపున రూ. 20వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు కే లక్ష్మయ్య, శంకర్, ఎంకయ్య, బాలరాజ్, రవి, రమేష్, పర్వతాలు, ఆంజనేయులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణకు ప్రత్యేక బస్సు



చేవెళ్ల: నగరంలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ, బహిరంగ సభకు చేవెళ్ల నుంచి శుక్రవారం బస్సును ప్రారంభించారు. రెవెన్యూ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో బస్సును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ రాజశేఖర్, ఎస్‌ఐ ప్రదీప్‌కుమార్, ఆర్‌ఐ రాజేశ్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి కల్యాణ తలంబ్రాల పంపిణీ



భక్తులకు తలంబ్రాలు అందజేస్తున్న ఆర్టీసీ అధికారులు

కుల్కచర్ల: ఆర్టీసీ అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు అన్నారు. భీంరెడ్డి సీతారాముల కల్యాణ తలంబ్రాల కోసం ఆర్టీసీ సూచనలకు అనుగుణంగా డీడీలు చెల్లించగా శుక్రవారం ఆర్టీసీ అధికారులు డీడీలు కట్టిన వారి ఇంటికి వెళ్లి తలంబ్రాలను అందించారు. ఆర్టీసీ అధికారులు చంద్రయ్య తదితరులు వీటిని పంపిణీ చేశారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్

డీసీసీబీ చైర్మన్ మనోహర్‌రెడ్డి

పరిగి: రంజాన్ మత సామరస్యానికి ప్రతీక అని డీసీసీబీ చైర్మన్ మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని జామియా మజీద్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పాలనలోనే అన్ని మతాలకు సమన్యాయం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ మాజీ సభ్యుడు మీర్‌మహమూద్‌అలీ, ఎండీ షోహెబ్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతను చాటిన అఖిలపక్ష నేతలు

తాండూరు: అంబేడ్కర్ జయంతి సందర్భంగా అఖిలపక్ష నేతలు ఏకతాటిపైకి వచ్చారు. శుక్రవారం జై భీం అసోషియేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం మహనీయుని విగ్రహాన్ని పట్టణంలో ఊరేగించారు. బీఆర్‌ఎస్, బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఊరేగింపులో పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, కౌన్సిలర్ నీరజ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీకృష్ణగౌడ్ పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత అంబేడ్కర్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. షాద్‌నగర్, చేవెళ్ల ప్రాంతాల్లో ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మొయినాబాద్ మండలం పెద్దమంగళారంలో సర్పంచ్ నరోత్తంరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి ఆవిష్కరించారు. అలాగే నగరంలో అంబేడ్కర్ భారీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి పలు మండలాల నుంచి నాయకులు, ప్రజాప్రతినిధులు తరలివెళ్లారు.

– సాక్షి నెట్‌వర్క్



మొయినాబాద్ రూరల్: హిమాయత్‌నగర్ చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య తదితరులు



షాద్‌నగర్ చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే నర్సింలు తదితరులు



షాద్‌నగర్: విగ్రహానికి పూలమాల వేస్తున్న పీసీసీ రాష్ట్ర కార్యదర్శి శంకర్



షాబాద్: తాళ్లపల్లి అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఏడీఏ రాజారత్నం, హెచ్చెం నర్సింహులు తదితరులు



కేశంపేట: పిల్లలతో కలిసి అంబేడ్కర్ జయంతిలో పాల్గొన్న విశాల తదితరులు



షాబాద్: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు



కొందుర్గులో నివాళులర్పిస్తున్న నాయకులు



శంకర్‌పల్లి: మోకిల గ్రామంలో..



మొయినాబాద్: శ్రీరాంనగర్ వేడుకల్లో పాల్గొన్న నేతలు



మొయినాబాద్: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



శంకర్‌పల్లి: నగరంలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు బస్సును ప్రారంభిస్తున్న ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి



కేశంపేట: ఎక్లాస్‌ఖాన్‌పేటలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రవీందర్ యాదవ్



చేవెళ్లలో నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు



కొత్తూరు: ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో...

ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు



మొయినాబాద్ రూరల్: చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ స్వప్న తదితరులు

మొయినాబాద్ రూరల్: ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ స్వప్న తెలిపారు. శుక్రవారం మండలంలోని నక్కలపల్లిలో సర్పంచ్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మాజీ సర్పంచ్ బాల్‌రాజ్, నాయకులు నిరంజన్‌గౌడ్, అంజయ్యగౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి లావణ్య పాల్గొన్నారు.



కేశంపేట: చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి

చలివేంద్రం ప్రారంభం

కేశంపేట: మండలంలోని పాపిరెడ్డిగూడలో సర్పంచ్ టీ విష్ణువర్ధన్‌రెడ్డి శుక్రవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాటసారులు, గ్రామస్తులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏ సుందరయ్య, నాయకులు కే నర్సింలు, లక్ష్మీనారాయణ, రాంచందర్ నాయక్ పాల్గొన్నారు.

శాకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

షాబాద్: శాకాహారంతోనే మానవులు ఆరోగ్యంగా ఉంటారని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ధ్యాన ప్రచార కార్యదర్శి బీ ఆంజనేయరెడ్డి, ప్రచారకర్త సీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని సీతారాంపూర్, పోతుగల్, పోలారం, దేవునిగడ్డ, మాచన్‌పల్లి, నాగర్‌కుంట గ్రామాల్లో ప్రజలకు ధ్యానం వల్ల కలిగే లాభాల గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మానవుని శరీర నిర్మాణం, దంతాలు, పేగుల వ్యవస్థలు కేవలం శాకాహారం తినడానికి మాత్రమే ఉన్నాయని చెప్పారు. మాంసం తినడం వల్ల క్యాల్షియం లోపంతో కీళ్ల ఎముకల వ్యాధులు వస్తాయన్నారు. ధ్యానం ద్వారా విశ్వశక్తి ప్రసారం జరిగి నాడీ మండల శుద్ధి జరుగుతున్నాని సూచించారు. సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, తలనొప్పి నుంచి క్యాన్సర్ వరకు ఎలాంటి రుగ్మతులు ధ్యానం వల్ల తగ్గుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలన్నదే తమ సొసైటీ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాస్, బాలకృష్ణారెడ్డి, కృష్ణ, వెంకటలక్ష్మి, రాధ, స్వప్న, సుభద్ర, రాంచంద్రయ్య, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పోతుగల్‌లో ధ్యానంపై అవగాహన కల్పిస్తున్న వెంకటేశ్వర్లు

జార్జ్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి

పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్

చేవెళ్ల: నవసమాజ నిర్మాణానికి పోరాడిన వీరుడు, పీడీఎస్‌యూ వ్యవస్థాపకుడు కామ్రేడ్ జార్జ్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తామని ఆ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ అన్నారు. చేవెళ్లలోని అంబేడ్కర్ భవన్‌లో శుక్రవారం జార్జ్‌రెడ్డి 51వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉస్మానియా క్యాంపస్‌లో అన్యాయాలను ఎదిరించి పోరాడిన యోధుడు జార్జ్‌రెడ్డి అన్నారు. ఆయన వారసులుగా ఆయన ఆశయాలను సాధించే బాధ్యత తమపై ఉందన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు కే జైపాల్, కార్యదర్శి బీ శ్రీకాంత్, నాయకులు ఎం సురేష్, ఎన్ అశోక్, అనిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



జార్జ్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

బల్సులపల్లిలో ఉచిత వైద్య శిబిరం

తలకొండపల్లి: మండలంలోని బల్సులపల్లిలో శుక్రవారం ఉప్పల ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో 206 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, గౌడసంఘం కల్వకుర్తి నియోజకవర్గ కన్వీనర్ అశోక్‌గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ దాసునా యక్, నాయకులు.. దశరథ్‌నాయక్, బాలకృష్ణానాయక్, రాథోడ్, యాదగిరినాయక్ పాల్గొన్నారు.

ఆమనగల్లులో ఇఫ్తార్ విందు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలో శుక్రవారం సాయంత్రం స్థానిక జామై మసీదు కమిటీ అధ్యక్షుడు మహ్మద్ మాసూం ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. స్థానిక పట్టణంలోని వివిధ మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లింలు పెద్ద సంఖ్యలో ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు. ఇఫ్తార్‌విందులు మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు గౌస్, ఖాదర్‌ఖాద్రీ, ఆమనగల్లు ఎంపీపీ అనిత, జెడ్పీటీసీ అనురాధ పత్యానాయక్, వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ నిట్టి నారాయణ, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు అర్జున్‌రావ్ పాల్గొన్నారు.

నిఖిత కుటుంబాన్ని ఆదుకోవాలి

ఆమనగల్లు: నాగర్‌కర్నూల్ జిల్లా మున్ననూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన నిఖిత మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరుతూ ఈనెల 16న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చలో అచ్చంపేట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. ఈ మేరకు ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం చలో అచ్చంపేట పోస్టర్లను వారు ఆవిష్కరించారు. నిఖిత కుటుంబ సభ్యులకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, కేసును తప్పుదోవ పట్టించిన పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలని, నిఖిత మృతికి కారణమైన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మైసయ్య, సుదర్శన్, అమర్‌నాథ్, రమేశ్, ఇమ్మాన్యుయెల్, ప్రవీన్, శివ, గోపి తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌గుప్తాకు సన్మానం

ఆమనగల్లు: తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శిగా ఎన్నికైన జూలూరి శ్రీనివాస్‌గుప్తాను ఆమనగల్లు సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్తా ఘనంగా సత్కరించారు. హైదరాబాద్‌లో గురువారం జరిగిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఎంప్లాయీస్ యూనియన్ ఎన్నికల్లో రాష్ట్ర కార్యదర్శిగా మాడ్గుల మండలం కొల్కులపల్లికి చెందిన శ్రీనివాస్‌గుప్తా 280 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ నేపథ్యంలో శ్రీనివాస్‌గుప్తాను శుక్రవారం సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్తా సన్మానించారు.

అందుబాటులోకి ఉచిత అంబులెన్స్



శంకర్‌పల్లి: అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్ నర్సింహారెడ్డి

శంకర్‌పల్లి: ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ప్రొద్దటూరు గ్రామ సర్పంచ్ ఏ నర్సింహారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గ్రామస్తుల సౌకర్యార్థం సర్పంచ్ తన సొంత డబ్బులతో ఉచిత అంబులెన్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవసరం ఉన్న వారు అంబులెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ బీ వెంకట్‌రెడ్డి తదితపాల్గొన్నారు.



మొయినాబాద్ రూరల్: నక్కలపల్లిలో అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్ స్వప్న

నక్కలపల్లిలో..

మొయినాబాద్ రూరల్: ఆపదలో ఉన్నవారికి అంబులెన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిరంజన్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నక్కలపల్లి పంచాయతీ కార్యాలయంలో అంబులెన్స్‌ను సర్పంచ్ స్వప్న, పంచాయతీ కార్యదర్శి లావణ్యలతో కలిసి నిరంజన్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు కోసం అంబులెన్స్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు.

బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్

షాద్‌నగర్ రూరల్: ఖమ్మంలో ఇటీవల బీఆర్‌ఎస్ నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో బాణసంచా పేలి చనిపోయిన వ్యక్తుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు డీ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం చీమలపాడులో బీఆర్‌ఎస్ నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో బాణసంచా ప్రమాదంలో ముగ్గురు మృత్యువాత పడ్డారని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం కోటి చొప్పున పరిహారం ఇవ్వడంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, గాయపడిన వారికి రూ. 50లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు కారకులైన ఎమ్మెల్యే, ఎంపీలపై కేసులు నమోదు చేయాలన్నారు. సమావేశంలో నాయకులు రాంప్రసాద్, నర్సింలు, పసుపుల శ్రీకాంత్, మోజస్, రాజేష్‌చౌహాన్, ఉదయ్‌కృష్ణ, శ్రీను, లింగారం కృష్ణయ్య, శంకరయ్య, రాంచందర్, రాందాస్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీఎస్పీ నాయకులు

వాలీబాల్ విజేత తాళ్లపల్లి సాయి జట్టు

షాబాద్: గ్రామీణ క్రీడాకారులకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని వ్యవసాయ శాఖ ఏడీఏ రాజారత్నం, ప్రజా కవి ఆశీర్వాదం, హెచ్‌ఎం డీ నర్సింలు పేర్కొన్నారు. మండలస్థాయి వాలీబాల్ పోటీల్లో విజేత జట్లకు శుక్రవారం బహుమతులను ప్రదానం చేశారు. మండలంలోని తాళ్లపల్లిలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా మూడు రోజులుగా మండల స్థాయి వాలీబాల్ పోటీలు జరిగాయి. మొదటి బహుమతిని తాళ్లపల్లి సాయి జట్టు సొంత చేసుకోగా రెండో బహుమతిని తాళ్లపల్లి చందు జట్టు కైవసం చేసుకుంది. విజేత జట్లకు ఏడీఏ రాజరత్నం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడూతూ.. క్రీడలతో ఆరోగ్యం పొందవచ్చని తెలిపారు. పట్టుదల, క్రమశిక్షణ ఉంటే విజయాలు వరిస్తాయన్నారు. ఓటమి గెలుపునకు నాంది కావాలన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ విజయ, అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఏ ఆంజనేయులు, నాయకులు జంగయ్య, నర్సింహులు, రామకృష్ణ, బాల్‌రాజ్, రాంచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



విజేత జట్లకు బహుమతులు అందజేస్తున్న ఏడీఏ రాజరత్నం, ప్రజాకవి ఆశీర్వాదం, హెచ్‌ఎం నర్సింలు